A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి
APTEL 2023/16425
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 178 మంగళవారం 30 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /

# ఎన్నికల తాయిలాలు రెడీ..

## రైతులకు రుణమాఫీ ప్రకటించే అవకాశం.!


ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 29:
అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్న సమయంలో ఓటర్లను ఆకర్షించే పలు పథకాలను ప్రకటిచేందుకు వైసీపీ సిద్ధం అవుతోంది. ఎల్లుండి ఏపీ క్యాబినెట్ భేటీ కానుండటంతో ఓటర్లకు భారీగా తాయిలాలు ప్రకటిస్తారని విస్తృత ప్రచారం జరుగుతోంది.మరోవైపు ఫిబ్రవరి 6వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలను నిర్వహించే అవకాశం ఉంది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతోంది. 4, 5 రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహించాలనే యోచనలో ఏపీ ప్రభుత్వం ఉంది.నెలాఖరులో నిర్వహిస్తున్న క్యాబినెట్ భేటీలో ఓటర్లను ఆకర్షించేందుకు అవసరమైన పలు నిర్ణయాలకు అమోద ముద్ర పడే అవకాశం ఉంది. రాష్ట్రంలో రైతుభరోసా పేరుతో ఏటా నగదు చెల్లిస్తున్నారు. మరోవైపు రైతులకు పెద్ద ఎత్తున రుణాలు కూడా ఉన్నాయి.రైతు భరోసా సున్నా వడ్డీ ఇన్‌పుట్ సబ్సిడీలతో పాటు పంటల భీమా కలిపి దాదాపు నాలుగు వేల కోట్లు బకాయిలు ఉన్నాయి. గత అక్టోబర్‌లో రైతులకు సున్నా వడ్డీ నిధులు విడుదల చేయాల్సి ఉన్నా వాటిని వాయిదా వేశారు. పంటల బీమా డబ్బు డిసెంబర్‌లో విడుదల చేయాల్సి ఉంది.



ఈ నిధుల విడుదల కూడా వాయిదా వేశారు.
రబీ పంటల కోసం ఏటా జనవరిలో చెల్లించాల్సిన రైతు భరోసా నిధులు విడుదల చేస్తుంటారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రుణమాఫీ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతోందని ప్రచారం జరుగుతోంది. రైతు రుణమాఫీ ద్వారా రాష్ట్రంలో రైతులకు ఏకమొత్తంలో రుణమాఫీ చేస్తారని చెబుతున్నారు. ఒక్కో రైతుకు రూ.50వేల నుంచి లక్ష రుపాయల వరకు రుణమాఫీ ప్రకటించే అవకాశాలు ఉన్నాయని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. రుణమాఫీ విధివిధానాలను ఎల్లుండి జరిగే కేబినెట్ భేటీలో కీలక నిర్ణయం తీసుకుంటారని చెబుతున్నారు.
మరోవైపు ఏపీలో ప్రభుత్వ ఉద్యోగుల్లో నెలకొన్న అసంతృప్తిని చల్లార్చేందుకు ఉద్యోగులకు వరాలు ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. కొత్త పీఆర్సీ వచ్చే లోపు మధ్యంతర భృతి ప్రకటిస్తారని చెబుతున్నారు. రాష్ట్రంలో గణనీయమైన స్థాయిలో ఉద్యోగులు ఉండటంతో వారిని తమ దారికి తెచ్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.
ఇక నిరుద్యోగుల అసంతృప్తిని చల్లార్చేందుకు డీఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో విజయవంతంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణాలను కూడా ఏపీలో అమలు చేయాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయంగా ఎంతమేరకు లబ్ది కలుగుతుందనే దానిని అంచనా వేస్తున్నారు. అన్నీ అనుకూలిస్తే ఎన్నికలకు ముందే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాలను అందుబాటులోకి తెచ్చే అవకాశాలు ఉన్నాయి.

# చంద్రబాబుకు భారీ ఊరట..

## - బెయిల్ పై సుప్రీంకోర్టు కీలక తీర్పు..!



ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ జనవరి 29:
ఏపీలో విపక్ష టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి సుప్రీంకోర్టులో ఇవాళ ఊరట లభించింది. గత టీడీపీ ప్రభుత్వంలో అక్రమాలు జరిగినట్లు సీఐడీ దాఖలు చేసిన కేసులో గతంలో హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ వైసీపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. ఇవాళ తన తీర్పును ప్రకటించింది. ఈ వ్యవహారంపై వైసీపీ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.
గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అక్రమాల వ్యవహారంలో సీఐడీ చంద్రబాబుతో పాటు మాజీ మంత్రి నారాయణపైనా కేసులు నమోదు చేసింది. ఈ కేసులో సీఐడీ అరెస్టు చేసే అవకాశం ఉండటంతో చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పొందారు. దీన్ని సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. చంద్రబాబుకు బెయిల్ ఇచ్చే విషయంలో హైకోర్టు కొన్నిఅంశాల్ని పట్టించుకోలేదని తెలిపింది. దీనిపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఇవాళ ఏపీ ప్రభుత్వ పిటిషన్ ను కొట్టేస్తూ తీర్పు వెలువరించింది.
అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబుకు హైకోర్టు గతంలో ఇచ్చిన ముందస్తు బెయిల్ ను సుప్రీంకోర్టు సమర్ధించింది. ముందస్తు బెయిల్ వల్ల దర్యాప్తుపై ప్రభావం పడుతుందన్న ఏపీ ప్రభుత్వ వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ముందస్తు బెయిల్ వల్ల దర్యాప్తుపై ఎలాంటి ప్రభావం పడదని తేల్చిచెప్పింది. దీంతో గతంలో హైకోర్టును ఇచ్చిన తీర్పును సమర్ధించిన సుప్రీంకోర్టు.. ఏపీ ప్రభుత్వ పిటిషన్ ను కొట్టేసింది.

# టీడీపీ కి బిజెపి తలుపులు తెరిచిందా..?




ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 29: బిజెపి ఆలోచనలో మార్పు వస్తోందా? తెలుగుదేశం పార్టీని ఎన్డీఏలోకి తీసుకుంటుందా? చంద్రబాబుకు తలుపులు తెరిచిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.ఎన్డీఏకు సారధ్యం వహిస్తున్న బిజెపిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా ఎన్డీఏను పునరేకికరించాలని బిజెపి భావిస్తోంది. అందులో భాగంగా గతంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలుగా ఉండి వివిధ కారణాలతో వెళ్లిపోయిన వారిని.. తిరిగి ఎన్డీఏ గూటికి చేర్చాలన్న ప్రయత్నంలో ఉంది. తెలుగుదేశం పార్టీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నట్లు సమాచారం.కర్ణాటకలో జేడిఎస్ ఇటీవల ఎన్డీఏలో చేరింది. గతంలో ఇదే కూటమిలో ఉండేది. వివిధ కారణాలతో బయటకు వెళ్ళింది. ఇప్పుడు మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఎన్డీఏ గూటికి చేరుకుంది. మరోవైపు నితీష్ కుమార్ నేతృత్వంలోని జెడియూ ఎన్డీఏలో తిరిగి చేరింది. గతంలో నితీష్ కుమార్ ఎన్డీఏలో నమ్మదగిన నేత. కొన్ని కారణాల రీత్యా ఎన్డీఏకు దూరమయ్యారు. ఇప్పుడు బిజెపికి దగ్గరయ్యారు. బిహార్ లో ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మరోవైపు పంజాబ్ లో అకాలిదళ్, మహారాష్ట్రలో ఉద్ధవ్ లు సైతం ఎన్డీఏకు చేరువ అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన చంద్రబాబును సైతం పిలుస్తున్నట్లు సమాచారం.
ఏపీలో గతం కంటే పరిస్థితి మారుతోంది. విపక్షాలు పట్టు బిగిస్తున్నాయి. గతంలో ఎటువంటి సర్వే వచ్చినా వైసీపీకి ఏకపక్ష విజయం దక్కేది. కానీ ఇటీవల బీజేపీ ఓ జాతీయ సంస్థతో ఏపీలో సర్వే చేపట్టింది. ఏపీలో హోరాహోరీ ఫైట్ నడుస్తుందని తేలింది. జగన్ ప్రభుత్వం పై విపరీతంగా ప్రజా వ్యతిరేకత పెరిగిందని సర్వే తేల్చింది. దీంతో బిజెపిలో ఒక రకమైన మార్పు కనిపిస్తోంది. చంద్రబాబును కూటమిలోకి తీసుకొని.. వీలైనంత పార్లమెంటు స్థానాలను ఎక్కువగా తీసుకోవాలని బిజెపి ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అటు జనసేన మిత్రపక్షంగా ఉంది. ఆ రెండు పక్షాలతో ఏపీలో రాజకీయాలు నడపాలని బిజెపి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ఏ చిన్న అవకాశం ఇవ్వకూడదని బిజెపి భావిస్తోంది. అందుకే ఇండియా కూటమిలోని కీలక రాజకీయ పక్షమైన జేడీయును తమ వైపు తిప్పుకుంది. ఈసారి జాతీయస్థాయిలో ఎన్డీఏ 400 పార్లమెంటు స్థానాలు దక్కించుకొని రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని కోలుకోలేని దెబ్బతీయాలని చూస్తోంది. అందుకే నితీష్ కుమార్, చంద్రబాబు లాంటి నాయకులు అండదండలు ఉండేలా ప్లాన్ చేస్తోంది. మొత్తానికైతే చంద్రబాబు విషయంలో బిజెపి మెత్తబడినట్లేనని తెలుతోంది. ఇప్పటికే పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఏపీలో పొత్తులపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో బిజెపి ప్రత్యేక ప్రకటన చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## సీఎం జగన్‌కు షర్మిల

# మాస్ వార్నింగ్...

## - ఏం పీక్కుంటారో.. పీక్కోండి.!!



ఆంధ్ర ప్రగతి పులివెందుల జనవరి 29:
జగన్ సీఎం అయ్యాక మారిపోయారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. సోమవారం కడప జిల్లాలో పర్యటించిన షర్మిల కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం అయ్యారు. షర్మిల అసహనానికి గురయ్యారు. తనపై సాక్షి పత్రికలు పుంఖానుపుంఖాలుగా రాయిస్తున్న తప్పుడు కథనాలపై ఆమె ఫైరయ్యారు. సాక్షిలో జగన్ రెడ్డికి ఎంత వాటా ఉందో తనకూ అంతే ఉందని స్పష్టం చేశారు.కడప జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన షర్మిల తనపై వైసీపీ నేతలు మీడియా, సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారంపై మండిపడ్డారు. రోజుకో జోకర్ ను తెస్తున్నారు. నాపై నిందలు వేపిస్తున్నారని మండిపడ్డారు. ఎన్ని నిందలు వేసినా నేను వైఎస్ షర్మిలా రెడ్డి నేనన్నారు.జగన్ అన్న అప్పటి మనిషి కాదని.. ఇప్పటి జగన్ అన్న ను ఎప్పుడు చూడలేదని మండిపడ్డారు. నా మీద స్టోరీలు అల్లుతున్నారు%ౄ% రోజుకో జోకర్ ను తెస్తున్నారు . నా మీద బురద చల్లుతున్నారు. నిన్న ఒక జోకర్ తో ప్రణబ్ ముఖర్జీ చెప్పాడట.. జగన్ జైల్లో ఉన్నప్పుడు..నా భర్త అనిల్ సోనియా ను కలిశారట.. జగన్ ను బయటకు రానివ్వద్దు అని లాబియింగ్ చేశామట .. ఇప్పుడు చెప్పడానికి ప్రణబ్ లేడు .. ఒక పెద్ద మనిషి పేరును కూడా మీరు వదలడం లేదు. మీ కుట్రలకు అంతే లేదు అని మండిపడ్డారు.
తనకు పదవి ఆకాంక్ష ఉంటే%ౄ%నాన్న ను అడిగి తీసుకోనా ? వైసీపీ లో నైనా పదవి తీసుకోనా ? అనిల్ , భారతి రెడ్డి తో కలిసి సోనియా వద్దకు వెళ్ళారని గుర్తు చేశారు. భారతి కి తెలియకుండా సోనియా ను అడిగారా అని ప్రశ్నించారు. భారతి రెడ్డి లేనప్పుడు అడిగారా ? కనీసం ప్రణబ్ ముఖర్జీ కూడా ఎక్కడ చెప్పినట్లు రికార్డ్ కూడా లేదు. తెలంగాణ లో నాతో కలిసి పని చేసిన వాళ్లకు సాక్షి సంస్థ ఫోన్లు చేస్తోంది.. తన పై వ్యతిరేకంగా మాట్లాడాలని అడుగుతున్నారని మండిపడ్డారు.
ఇదే సాక్షి సంస్థలో నాకు బాగం ఉంది.. సగం భాగం ఇచ్చారు వైఎస్సార్.. సగం భాగం ఉన్న నాపై నా సంస్థ బురద చల్లుతుందని మండిపడ్డారు. విలువలు ,విశ్వసనీయత లేకుండా దిగజారుతున్నారు.. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మేలు చేయడానికే ఇక్కడకు వచ్చానని.. - ప్రత్యేక హోదా వచ్చే వరకు. ఇక్కడ నుంచి కదలనని ..పోలవరం వచ్చే వరకు కదలనని.. ఏం పీక్కుంటారో%ౄ% పీక్కోండని స్పష్టం చేశారు. షర్మిల ఆవేశం చూసి కాంగ్రెస్ నేతలు కూడా ఆశ్చర్యపోయారు.
నిజానికి సాక్షి పత్రికతో పాటు వైసీపీ నేతలు, ఆ పార్టీ పెయిడ్ ఆర్టిస్టులు సాక్షిలో కూర్చుని వండే వింత కథలకు అంతే ఉండదు. గతంలో విపక్ష నేతలు బలైపోయేవారు. ఇప్పుడు జగన్ రెడ్డి సొంత చెల్లిని టార్గెట్ చేసుకోవడం ఆశ్చర్యకరంగా మారింది. సొంత చెల్లి కూడా కన్నీరు పెట్టుకునేలా సాక్షిలో తప్పుడు రాతలు రాయిస్తున్నారు జగన్ రెడ్డి.ఈ సమావేశంలో షర్మిల మాట్లాడుతూ... ఇప్పుడున్న జగన్ నా అన్న కానే కాదన్నారు. జగన్ పై తనకు ఎలాంటి వ్యక్తిగత ద్వేషం లేదన్నారు. వైసీపీలోని జగన్ సైన్యం తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తుందని ఆరోపించారు. రోజుకొక జోకర్ తనపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని మండిపడ్డారు. మహిళ అని కూడా చూడకుండా చాలా దిగజారి మాట్లాడుతున్నారని షర్మిల ఫైర్ అయ్యారు. తాను పులివెందుల పులిబిడ్డనన్న షర్మిల.. ఎవ్వరికి భయపడనన్నారు. ఏం చేస్తారో చూస్తానంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సాక్షి పత్రికలో తనకు కూడా వాటా ఉందన్నారు. సోషల్ మీడియాలో వైసీపీ తనపై దుష్ప్రచారం చేయిస్తుందని తీవ్రంగా స్పందించారు. ఇలాంటి బెదిరింపులకు తాను భయపడనన్నారు. ఎవరు ఏం చేసినా బెదిరేది లేదన్నారు.
తనకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్న సాక్షి మీడియాలో తనకు సైతం వాటా ఉందని వైఎస్ షర్మిల తెలిపారు. తానూ రాజశేఖర్ రెడ్డి బిడ్డనేన్న షర్మిల... సాక్షిలో తనకు తప్పకుండా భాగం ఉందన్నారు. కొందరు జోకర్ గాళ్లు బుద్ధిలేకుండా సోషల్ మీడియాలో రెచ్చిపోయి మాట్లాడుతున్నారన్నారు. జగన్ రెడ్డి సైన్యంలో రోజుకొక జోకర్ ను తనపైకి పంపుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను పులివెందుల బిడ్డనేనని ఏమి పీక్కుంటారో పీక్కోండి అంటూ వైఎస్ షర్మిల విరుచుకుపడ్డారు.
జగన్ పత్రికలో తనపై వ్యక్తిగతంగా వార్తలు రాయిస్తున్నారని వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పత్రికలో సీఎం జగన్‌కు ఎంత భాగస్వామ్యం ఉందో తనకూ అంతే ఉందన్నారు. ఆ విషయం మరిచి ఇష్టానుసారం వార్తలు రాయిస్తున్నారన్నారు. వైసీపీ నేతలు ఏం రాసినా, ఏం చేసినా భయపడే ప్రసక్తే లేదన్నారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా తన మార్క్ సంక్షేమ పాలన అందించారన్నారు. వైఎస్ఆర్ మార్క్ పాలన వైసీపీ పాలనలో లేదన్నారు. కడప జిల్లాకు చెందిన జగన్ సీఎం అయినా స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేయలేకపోయారని ఎద్దేవా చేశారు

# ప్రజా వినతులపై ప్రత్యేక దృష్టి సారించండి.

**-జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 29:
జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రజా వినతులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య సంబంధిత అధికారులను సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య మాట్లాడుతూ స్పందన విజ్ఞప్తులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. దరఖాస్తులన్నింటిని వితిన్ ఎస్ఎల్ఎ లోగా ప్రజలు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్-ఎల్ఎ లోకి వెళ్లకుండా క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులను రెండు రోజుల్లో క్లియర్ చేయాలని డిఆర్ఓ సంబంధిత అధికారులను ఆదేశించారు.
1) గోస్పాడు మండలం యాల్లూరు గ్రామ నివాసితుడు దూదేకు సిద్దయ్య తనకు ఎడమ కాలు, ఎడమ చేయి లేదని వికలాంగత్వ సర్టిఫికెట్ కూడా ఉందని తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాల్సిందిగా కోరుతూ డిఆర్ఓ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
2) గడివేముల మండలం పెసరవాయి గ్రామ నివాసితుడు తన తండ్రి మరణించారని తమకున్న సర్వేనెంబర్ 58లో 2.32 సెంట్లు, 59 లో 2.15 సెంట్లు వుందని సదరు స్థలాన్ని పాస్ బుక్ లో మా తల్లి గారి పేరు ఎక్కించి ఇవ్వాలని డిఆర్ఓ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
3)పాత కందుకూరు గ్రామ నివాసితుడు సుందరరాజు తనకు 2022 ఫిబ్రవరి మాసం నుండి వృద్ధాప్య పెన్షన్ ఆగిపోయిందని....తన కుమారుడు కారు కొన్నందున పెన్షన్ నిలిచిపోయిందని....బియ్యం కార్డులో తన కుమారుని పేరు తొలగించాలని కోరుతూ డిఆర్ఓ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
ఇంకా ఈ కార్యక్రమంలో 187 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా రెవిన్యూ అధికారికి అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# నంద్యాల జిల్లా ఆర్మడు రిజర్వు కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 29:
నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డివార్షిక తనిఖీలలో భాగంగా నంద్యాల జిల్లా ఏ ఆర్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఏఆర్ కార్యాలయం వద్దకు రాగానే ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, డి.ఎస్.పి రంగముని పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.అనంతరం సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏఆర్ కార్యాలయంలోని పలు విభాగాలను అనగా ఆర్ ఐ స్టోర్స్, ఆయుధాగారం ,సెక్యూరిటీ విభాగం, ట్రాన్స్పోర్ట్ విభాగం డ్యూటీ ఆర్ఎస్ఐ కార్యాలయం, హోంగార్డ్ కార్యాలయం మొదలగు విభాగాలను పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేసి రికార్డులు అన్నీ ఎప్పటికప్పుడు అప్డేట్ లో ఉంచుకోవాలని కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి సిబ్బందితో మాట్లాడుతూ ఏ.ఆర్ పోలీసుల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అన్నీ విభాగాలలో వృత్తినైపుణ్యం పెంపొందించుకోవాలని,ఎన్నికలలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని,అందుకు ముఖ్యంగా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యాంగా ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలౌతుందన్నారు. మీదైనందిన విధులలో నైపుణ్యం, ఫిజికల్ ఫిట్ నెస్ ను మెరుగుపరచడం జరగాలని,ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా విదులు నిర్వహించాలని తెలియజేశారు.ప్రముఖుల బందోబస్తు, పికెట్ డ్యూటిలు,ఎస్కార్ట్ డ్యూటి తదితర విధులలో సమర్థవంతంగా నిర్వహించాలని తెలుయజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ



అడ్మిన్ జి.వెంకట రాముడు ఏ ఆర్ డిషనల్ ఎస్పీ చంద్రబాబు, డి.ఎస్.పి రంగముని , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సుధాకర్, శ్రీనివాసులు గారు, మంజునాథ్, ఆర్ఎస్ఐలు వీరన్న, దాదా పీరయ్య, హర్షవర్ధన్ రెడ్డి, సోమశేఖర్, కాళీ శ్రీ చరణ్మరియు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 29:
నంద్యాల జిల్లాలోని స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని నూనెపల్లె సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వి బాల వెంకట్ పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్మికులు గ్రామపంచాయతీలలో వీధులను మురికి కాలువలను శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ గ్రామాలలో ప్రజలకు అంటూ వ్యాధులు వ్యాపించకుండా ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడుతూ అధికారులకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తూ పనిచేస్తున్నారని అటువంటి స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనాలు 12 నెలల నుండి 22 నెలల వరకు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి లు 14వ, 15వ, ఫైనాన్స్ నిధులు వచ్చినప్పుడు ఆరు నెలల వేతనాలు ఇవ్వమని సర్క్యులర్ ఇచ్చిన కానీ ఏ ఒక్క ఎంపీడీవో కానీ సర్పంచులు కానీ పంచాయితీ కార్యదర్శులు గానీ కేవలం ఒకటి రెండు నెలలు వేతనం మాత్రమే ఇచ్చారు అని మిగతా నెలల వేతనాలు కార్మికులు అడిగితే మీరు పనులు సాలి%శీ%చుకోండి అని బెదిరిస్తున్నారు జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారులు చొరవ చూపి వారికి వేతనాలు ఇచ్చేలాగా చర్య తీసుకోవాలన్నారు. స్వచ్ఛభారత్ కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని బ్లౌజులు, చీపుర్లు, డ్రస్సులు, చెప్పులు, సబ్బులు, నూనె ఇవ్వాలని చెత్త బండ్ల రిపేర్లు అధికారులే చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాల విడుదల చేసిన 680 జీవో ప్రకారం స్వచ్ఛభారత్ కార్మికులకు నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని



రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలి అని ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం డిపిఓ మంజుల మేడం కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ యూనియన్ నాయకులు దేవదాసు త్యాగరాజు నారాయణ సుబ్బరాయుడు హనుమంతు శేఖర్ సామేలు బాలన్న మద్దిలేటితోపాటు జిల్లా వ్యాప్తంగా వందమంది స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1 న నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారం.

**- ఆర్య వైశ్యులు రాజకీయంగా ఎదగాలి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 29:
నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం ఫిబ్రవరి 1 న నిర్వహిస్తున్నట్లు నూతన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బవనాసి నాగమహేష్ పేర్కొన్నారు. వాసవీ భవనంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్న రామ సత్యనారాయణ, ఏపి మహా సభ గౌరవ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు,మాజీ రాజ్యసభ సభ్యులు టిజి.వెంకటేష్ పాల్గొంటున్నారని అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1 న సౌజన్య ఫంక్షన్ హాల్ లో నూతన జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం కు అందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని అన్నారు.ఎన్నికల్లో ఆర్యవైశ్యులు అందరూ తమకు నచ్చిన నాయకులకు ఓటు వేయాలని అన్నారు.ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాల్వ విజయ శేఖర్, మామిల్ల నాగరాజు,అడ్డగాళ్ళ మధుసూదన రావు తదితరులు పాల్గొన్నారు.





# సోషల్ వెల్ఫేర్ డిడి చింతామణి పై విచారణ చేపట్టాలి.

**-సిపిఐ యంయల్ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 29:
జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి చింతామణి అవినీతి పై తక్షణమే విచారణ జరిపించాలని సిపిఐ యంయల్ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు. అనంతరం నంద్యాల పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో డీఆర్ ఓ పుల్లయ్య కి వినతి పత్రం సమర్పించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ డిడి చింతామణి సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించడంలో విఫలమై అక్కడ పనిచేస్తున్న వార్డెన్లను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తోందని అంతేకాకుండా తనమాట వినని వార్డెన్లు సస్పెండ్ చేయడం లేదా వారిని మానసికంగా హింసించడం లాంటి చర్యలకు పాల్పడితు లక్షలకు లక్షల రూపాయలు వారి వద్దనుండి వసూలు చేస్తుందని పోస్టింగ్ కావాలన్నా ఇంకా ఏమైనా కావాలన్నా ముడుపులు లేనిదే మాట్లాడడం కుదరదు అంటుంది ఇలాంటి అవినీతి ఆరోపణలు ఎన్నో సార్లు అధికారులకు విన్నవించుకున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు ఇందుకు సాక్ష్యంగా ఏకంగా తన వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనే ఆమె అవినీతి బాగోతాన్ని బట్టబయలు చేసిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అంటే ఆమె అవినీతి బాగోతాన్ని అధికారులే సమర్థిస్తున్నారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే విచారణ జరిపించాలని ఆ విచారణకు ప్రజా సంఘాల నాయకుల సమక్షంలో జరిపించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# గోశాలలకు లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన అభిరుచి మధు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 29:
నంద్యాల పట్టణంలోని స్టేట్ బ్యాంక్ కాలనీలో ఉన్న బృందావన గోశాలకు భారతీయ జనతా పార్టీ నాయకులు నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు లక్ష రూపాయలు విరాళం అందించారు. సోమవారం నంద్యాల నియోజకవర్గం బిజెపి కన్వీనర్ అభిరుచి మధు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ కాలనీలో ఉన్న బృందావన గోశాలను సందర్శించారు. బృందావనం గోశాల వ్యవస్థాపకులు బసవరాజును కలిసి గోమాతల యోగక్షేమాలు తెలుసుకొని గోశాలకు అవసరమైన వనరుల కొరకు బృందావన గోశాల గౌరవ అధ్యక్షుడుగా కొనసాగుతున్న అభిరుచి మధు గోమాతల కొరకు ఒకలక్ష రూపాయలు గోశాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బృందావన గోశాల వ్యవస్థాపకులు బసవరాజు నంద్యాల పట్టణ అధ్యక్షుడు కాసెట్టి చంద్రశేఖర్ లక్ష్మిరెడ్డి ఉపేంద్ర నాథ్ రెడ్డి సాయిరాం సుదర్శన్ రెడ్డి కేతుపల్లి చంద్రశేఖర్ బలరాం ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొనడం జరిగింది.

# సేవలాల్ గుడి నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలి.

**-జిల్లా కలెక్టర్ స్పందనలో డిఆర్ఓ ను కోరిన జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 29:



బంజారాలకు ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు మారెమ్మ అమ్మవారి గుడి నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించి పట్టా మంజూరు చేసి ఇవ్వాలని జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కోరారు.సోమవారం నంద్యాల జిల్లాలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, ఆత్మకూరు మండల అధ్యక్షులు మల్లికార్జున నాయక్ కలిసి కొట్టాల చెరువు గ్రామంలో గుడి నిర్మాణానికి సంబంధించిన స్థలం విషయంపై స్పందనలో వివరించారు. ఈ సందర్భంగా రాజు నాయక్.. మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం కొట్టాల చెరువు గ్రామంలో ప్రభుత్వ స్థలం ఉన్న అధికారులు గుడి నిర్మాణానికి కేటాయించకుండా అడ్డుపడుతు ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. దాదాపు కొన్ని నెలల నుండి మల్లికార్జున నాయక్ అధికారులబి చుట్టూ తిరుగుతున్న తాసిల్దార్ పట్టించుకోకపోగా గ్రామాని సందర్శించిన దాఖలాలు లేవన్నారు. ఈరోజు డిఆర్ఓ తాసిల్దార్ కు చెప్పడంతో వెంటనే గుడి నిర్మాణానికి అనుమతించారని అన్నారు.
కొట్టాల చెరువు గ్రామంలో సేవలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి ఆ గ్రామంలోనే స్థలం ఏర్పాటు చేసుకుని గుడి నిర్మించుకోవాలని జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గారికి అలాగే ఆ గ్రామ ప్రజలకు తెలియజేశారు.స్పందించిన కలెక్టర్ కు డిఆర్ఓ కు రాజు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్‌ను ఓడించేందుకు ప్రజలు సిద్ధం

**-నంద్యాల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్.**







ఆంధ్రప్రగతి నంద్యాల జనవరి29:
జగన్ పాదంతో విసిగిపోయిన ప్రజలు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగన్ ను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నంద్యాల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి ఎం ఎం డి ఫరూక్ విమర్శించారు. నంద్యాల పట్టణంలోని ఒకటవ వార్డు నందు వార్డు కౌన్సిలర్ పిచ్చిక నాగార్జున ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించిన "బాబు ష్యూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ" కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు టీడీపీ నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ మాజీ రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ పట్టణ అధ్యక్షులు మనియర్ ఖలీల్ పాల్గొన్నారు. టిడిపి నాయకులు వార్డుకు చేరుకోగానే కౌన్సిలర్ నాగార్జున పెద్ద గజమాలను క్రేన్ సహాయంతో వేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మాధ్యమైతే ఎనిమిది పార్క్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి టిడిపి మినీ మేనిఫెస్టో కరపతాలను ప్రజలకు ఇస్తూ వాటిని వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే టీడీపీ అమలు సంక్షేమ పథకాలు ను ప్రతి ఇంటికి తిరిగి వివరించారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ..వైసీపీ దురాగతాలకు ప్రజా కోర్టులో శిక్షపడే సమయం ఆసన్నమైందని, జగన్ కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని తెలిపారు.
జగన్ నియంతృత్వ ధోరణి వలన వైసీపీ తరపున అభ్యర్థులు బరిలో దిగడానికి నిరకరిస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో ప్రజలు గ్రహించాలన్నారు.
ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని జగన్ ప్రకటించడంతో, జగన్ ను ఓడించేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని జగన్ అహంకారానికి, వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు రైతులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు అంతా సిద్ధమయ్యారని,తల్లి చెల్లితో సహా రాష్ట్రంలో వైసీపీ భాదితులందరు వైసీపీకి వ్యతిరేకంగా ప్రచారం చేయడానికి సిద్దంగా ఉన్నారని,
ఎన్నికల తర్వాత వైసీపీ జెండా కనుమారుగు అవ్వనుందని యుద్ధం మొదలైంది,
ఈ కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో టీడీపీ జనసీనలు కూటమిలు గెలుస్తాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జై నాబీ.టీడీపీ నాయకులు లెజెండ్ బాలు, మాబు గుల్లి,మున్నా, సంజీవ, మల్లి, సుంకయ్య, మహేష్ ,దుర్గ,ప్రసాద్ బల్లి, గురు ప్రసాద్, పెద్ద స్వామి, ఇమ్రాన్ జన సేన నాయకులు విశ్వ,రాజు తదితరులు పాల్గొన్నారు

# జగన్ బీసీల నడ్డి విరిచిచాడు.

**-నంద్యాల నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి29:
గోస్పాడు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున జయహో బీసీ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీలకు ఎప్పుడు అండదండగా నిలిచింది టీడీపీనేనని ఆనాడు బీసీలకు అండగా ఎన్టీఆర్ నేడు నారా చంద్రబాబు నాయుడు బీసీలను అక్కున చేర్చుకుని వారి హక్కుల కోసం పోరాటం చేశారని వ్యాఖ్యానించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలను మానసికంగా దెబ్బతీయటానికి వారిపై 26 వేల కేసులు పెట్టడం నిజం కాదా? అని నిలదీశారు. 70 వేలకు పైగా బీసీ బ్యాక్ లాక్ పోస్టులను భర్తీ చేయలేదని,13 బీసీ భవనాలు, 1180 కమ్యూనిటీ హాళ్లు నిర్మాణాలను నిలిపివేయడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. బీసీ సబ్ ప్లాన్ కోసం టీడీపీ హయాంలో రూ.36,4075 కోట్లకుపైగా ఖర్చు చేసిందని, కానీ ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో రూ.76,000 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి బీసీలకు అన్యాయం చేశారని
జగన్ బీసీ సోదరుల ఓట్లు దండుకోవటానికి అబద్దపు హామీలను ఇచ్చి బీసీలంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు మాకు బ్యాక్ బోన్ అని ప్రగల్భాలు పలికి నేడు బీసీ సోదరుల నడ్డి విరిచడాని అని అన్నారు.
పేరుకు ఉత్తుత్తి బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి నామ మాత్రంగా బీసీ సోదరులను
చైర్మన్లుగా నియమించారని, ఒక్క రూపాయి కూడా రుణాలు ఇప్పటి వరకు ఆయా కార్పొరేషన్లకు అందించలేదన్నారు. బీసిలకు సంక్షేమం అందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో బీసీ సోదరి సోదరులంతా టీడీపీ జనసేనలకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు తులసి రెడ్డి.రామచంద్రరావు. డాక్టర్ బాబాన్.బీసీ నాయకులు నాగేశ్వర్ యాదవ్. వలసల రామకృష్ణ. గోవింద్ నాయుడు. మల్లికార్జున.బోయ రామకృష్ణ. ఉప్పరి సురేష్.భూషన్న.అరుణ్ కుమార్. బాల నాయుడు. శ్రీనివాస్ యాదవ్. సుధాకర్. మనోజ్. పెద్ద హుస్సేన్.ఫరూక్ హుస్సేన్.వెంకట్ రెడ్డి.శీలం భాస్కర్ రెడ్డి.కాటం తులసి ఈశ్వర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



# భూకబ్జాకు పాల్పడిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలి.

**-నంద్యాల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి29:
వైసీపీ నేతలు తమ పార్టీ అధికారంలో ఉందన్న ధీమాతో యథేచ్ఛగా భూ కబ్జాలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి టీడీపీ నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ పేర్కొన్నారు.
నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం పసురపాడు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన చెత్త సంపద సృష్టి కేంద్రాన్ని వైసీపీ నాయకులు రాత్రికి రాత్రి పడగొట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. పడగొట్టిన స్థలాన్ని పసురపాడు మాజీ సర్పంచ్ పుందరి కాక్ష రెడ్డి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ తో కలసి పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ నాడు తెలుగుదేశం హయాంలో స్వచ్ఛ భారత్ నిధుల కింద చెత్త సంపద సృష్టి కేంద్రం నిర్మిస్తే నేడు అదే కేంద్రాన్ని కబ్జా చేయడం దారుణమని వైసీపీ నాయకులు యథేచ్ఛగా ప్రభుత్వ స్థలాలను భూ ఆక్రమణలకు పాల్పడుతునన్నా. చర్యలు తీసుకోకపోవడం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించారు. రెవెన్యూ, ఇరిగేషన్,ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్.. ఇలా ఏశాఖ పడితే ఆ శాఖలో ఖాళీగా కనిపించిన భూములు, స్థలాలను కబ్జా చేస్తున్న వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## డోన్ రూరల్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్.అస్రత్ బాషా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 29:
నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన డోన్ రూరల్ ఇన్స్పెక్టర్ ఎస్.అస్రత్ బాషా. సాధారణ బదిలీలో భాగంగా అనంతపురం జిల్లాలో పనిచేస్తు నంద్యాల జిల్లా డోన్ రూరల్ ఇన్స్పెక్టర్ గా బదిలీ అయిన ఎస్.అస్రత్ బాషా సోమవారం పదవి బాద్యతలు స్వీకరించిన అనంతరం నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ని జిల్లా పోలీస్ కార్యాలయం నందు పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.



## నంద్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జి. రవీంద్ర.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 29:
నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జి. రవీంద్ర . సాధారణ బదిలీలో భాగంగా నంద్యాల తాలూకా రూరల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తు నంద్యాల జిల్లా నంద్యాల స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ గా బదిలీ అయిన జి.రవీంద్ర సోమవారం నంద్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ గా పదవి బాద్యతలు స్వీకరించిన అనంతరం నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ని జిల్లా పోలీస్ కార్యాలయం నందు పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు





## ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి.

**-మెడికల్ జిల్లా కార్యదర్శి డి. శ్రీనివాసులు డిమాండ్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 29:
నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని మెడికల్ జిల్లా కార్యదర్శి డి శ్రీనివాసులు డిమాండ్ చేశారు.
సోమవారం నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.
అనంతరం మెడికల్ జిల్లా కార్యదర్శి డి శ్రీనివాసులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు గత మూడు నెలల నుండి జీతాలు ఇవ్వకపోవడంతో కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఏజెన్సీ వారు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ప్రతినెల ఏడవ తేదీలోపు వేతనాలు చెల్లించాల్సి ఉండగా నేటికీ మూడు నెలలు కావస్తున్న జీతాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడిందని వెంటనే స్పందించి కార్మికులకు రావాల్సిన మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చారించ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ జిల్లా అధ్యక్షులు సుశీలమ్మ ఉపాధ్యక్షులు తులశమ్మ రాణి లక్ష్మి రవణమ్మ తదీతరులు పాల్గొన్నారు.

# వాణిజ్య పంటలతో రైతులకు అధిక లాభాలు.

**-మండల వ్యవసాయ శాఖ అధికారి బి నాగేశ్వర్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 29:
వాణిజ్య పంటల సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని మహానంది మండల వ్యవసాయ అధికారి బి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలంలోని గోపవరం రెవిన్యూ గ్రామ పరిధిలోని ఎం సి ఫారం సమీపంలో జి. పృధ్వి రాజకుమార్ రెడ్డి ఆరు ఎకరాలలో సాగు చేస్తున్న పొగాకు పంటను సందర్శించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి బి నాగేశ్వర్ రెడ్డిమాట్లాడుతూ పొగాకు సాగుతో ఎకరానికి దిగుబడి 15 క్వింటాలకు పైగా వచ్చే అవకాశం ఉన్నదని, ఇప్పుడున్న మార్కెట్ ధర ప్రకారం సాగు ఖర్చుపోగా, ఎకరాకు లక్ష అరవై వేలు రూపాయలు పైనే మిగిలే అవకాశం ఉందన్నారు. మండలంలో ఈ రబీ సీజన్లో వాణిజ్య పంట అయిన పొగాకు పంటను రైతులు, 100 ఎకరాలకు పైగా సాగు చేస్తున్నారని తెలిపారు. వివిధ గ్రామాలలో రైతులు పొగాకు పంటను సాగు చేస్తున్నాలని,పొగాకు పంటలో దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని, మార్కెట్ రేటు కూడా ఆశాజనకంగా ఉండడంతో, రైతులకు ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయని. 10 నుండి 12 క్వింటాళ్లు దిగుబడి వచ్చే అవకాశం ఉన్నదని. రైతులు రబీ సీజన్లో, వరి పంటలు కాకుండా, వాణిజ్య పంటలు సాగు చేస్తే మంచి ఫలితాలు పొందవచ్చని,రైతులు ఇలాంటి ఆదాయం వచ్చే వాణిజ్య పంటలను సాగు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఏ హరిత, ఎంపీఈఓ ఇంద్రాణి,రైతులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో గల జిల్లా బోర్డర్ చెక్పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు.



ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు జనవరి 29:
నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డిఆదేశాలమేరకు ఇతర జిల్లాల నుంచి అక్రమంగా రవాణాచేయు మద్యం, డబ్బులు, ఏ ఇతర వాటినైనా అక్రమ రవాణా చేయూటను అరికట్టడానికి ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో గల కర్నూలు మరియు నంద్యాల జిల్లాలకు మధ్య బోర్డర్ గా ఉన్న బ్రాహ్మణకొట్కూరు గ్రామ సమీపంలోని రాయల్ ప్యాలెస్ వద్ద ఇంటర్ డిస్టిక్ చెక్పోస్ట్ ను ఏర్పాటు చేయడమైనది. సోమవారం సాయంత్రము 7 గంటలకు ఆత్మకూరు డిఎస్పి ఏ శ్రీనివాసులు రావు బ్రాహ్మణకొట్కూరు ఎస్సై నాగార్జున తో కలసి చెక్పోస్ట్ ను అకస్మిక తనిఖీ చేసి అక్కడ ఉన్నటువంటి సిబ్బందికి కర్నూల్ డిస్టిక్ నుంచి నంద్యాల వైపు వచ్చే ప్రతి వాహనంను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశాలు ఇస్తూ ఏదైనా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సిబ్బందికి తెలియజేశారు.



# కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 29:.

జనవరి 30వ తేదీ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టి వ్యాధిగ్రస్తులకు చేసిన సేవలకు గాను ప్రతి సంవత్సరం జనవరి 30వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం వారు ఆంటీ లెప్రసిటీలో భాగంగా స్పెర్స్ లెప్రసీ అవేర్నెస్ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం జనవరి 3వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వము కుష్టి వ్యాధి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది దీనికి సంబంధించిన లక్షణాలను మన ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామం పట్టణంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన కరపత్రాలు బ్యానర్ను జిల్లా కలెక్టర్ సందేశము మరియు గ్రామ సర్పంచ్ సందేశము ను సోమవారం డిఆర్ఓ పుల్లయ్య డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ డిఎల్ఏటి అధికారి డాక్టర్ శారదాబాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుంత నాయక్ శ్రీ విజయకుమార్ పీఎంఓ చంద్రశేఖర్ రెడ్డి డిపిఎమ్ఓ ఆర్ వెంకటరమణ మరియు డిపిఎమ్ఓ ఎంపిహెచ్ఇఓలు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ ( కల్వర్టు ) కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 29:

నంద్యాల పట్టణ గాంధీ చౌక్ కూరగాయల మార్కెట్ కు పోయే రహదారి పరిస్థితి

కాల్వను తవ్వి వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రజలు, కాల్వ చెత్త చెదారంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న స్థానికులు మరియు ప్రజలుఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మాజీద్ ఖాన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ కూరగాయల మార్కెట్ పోయే రహదారిలో ఉన్న కాల్వను తవ్వి గత ఐదు రోజులు అవుతున్న పనులు త్వరగా చేయకుండా నిర్లక్ష్యం వహిస్తు మార్కెట్ కొరకు వచ్చే వందలాదిమంది ప్రజలు ఇబ్బంది పెడుతున్న అధికారులు జనాభా రద్దీగా ఉన్న ప్రాంతాలలో ఏవైనా పనులు మొదలుపెట్టినప్పుడు ఆ పనిని యుద్ధ ప్రాతికన వెంటనే పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది కానీ నంద్యాల పట్టణంలో మాత్రం అభివృద్ధి పేరుతో పనులు మొదలుపెట్టి వారాలు వారాలు నిర్లక్ష్యం వహిస్తున్నారు ఈ నిర్లక్ష్యం ద్వారా వారు అభివృద్ధి చేసే డబ్బు కంటే ఆ ప్రాంత వ్యాపారస్తులు నష్టపోయిన వారి డబ్బు ఎక్కువ అవుతుంది కావున వెంటనే ఈ పనులను పూర్తి చేయాలని ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యవర్గ సభ్యులు హుస్సేన్ సా, షేక్షావలి పాల్గొన్నారు.

# ఆందోళనలతో ప్రభుత్వ వ్యతిరేకత

## - ప్రజల సమస్యలపై నిర్లక్ష్య వైఖరి - ఎన్నికల్లో ప్రభావం చూపనున్న కార్మిక సంఘాలు

విజయవాడ,జనవరి29 :

ఎపిలో ఇటీవలి వరుస ఆందోళనలు అధికార వైసిపిపై తీవ్ర వ్యతిరేకతను చాటాయి. ఈ ప్రభుత్వం తమను పట్టించుకోదన్న వైఖరిలో పలు రంగాలు ఉన్నాయి. మరింత మెరుగైన వేతనాలు, ప్రయోజనాలు కావాలని వివిధ విభాగాలకు చెందిన వేలాదిమంది కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. అనేక సంఘాలు ఇప్పటికే నిరసనలకు దిగడమో లేదా ఎన్నికల్లోగా ఆందోళనలు చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించడమో చేస్తున్నాయి. వారి డిమాండ్లను పరిశీలిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో వారిలో కొంతమంది మాత్రమే తాత్కాలికంగా తమ ఆందోళనలను ఆపారు. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు సైతం ప్రభుత్వంతో కొంత కాలంగా పోరాడు తున్నారు. ఎస్మాను ప్రయోగించడం ద్వారా ఆందోళనలను అణగదొక్కేందుకు ప్రభుత్వం ప్రయత్నించింది. కానీ అంగన్‌వాడీలు తమ పట్టును ఏమాత్రమూ సడలించ లేదు. ఆందోళన విరమించలేదు. తమ డిమాండ్లన్నింటికీ ప్రభుత్వం ఆమోదించేవరకు సమ్మె కొనసాగి తీరుతుందని స్పష్టం చేశారు. న్యాయమైన తమ డిమాండ్ల పట్ల ప్రభుత్వం దీర్ఘకాలంగా ఉదాసీనంగా వ్యవహరించడంపై ఉపాధ్యాయ సంఘాల నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. దశలవారీగా నిరసనలు చేపట్టేందుకు ఎ.పి యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ సమాయత్తమవుతోంది. విజయవాడలో ఫిబ్రవరి మొదటి వారంలో మహాధర్నాతో ముగించాలని భావిస్తోంది. రూ.18 వేల కోట్ల మేరకు వివిధ పద్దుల కింద పెండింగ్ వున్న తమ బకాయిలు, ఎరియర్లను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పారా మెడికల్ సిబ్బంది, 104, 108 అంబులెన్స్ సర్వీసుల్లో పని చేస్తున్న ఇతర ఉద్యోగులు జనవరి 23 నుండి ప్రతిపాదిత సమ్మెకు ఆరోగ్య శాఖకు నోటీసు ఇచ్చారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వేతనాలు, ఇతర ప్రోత్సాహకాలను పెంచాలని వారు కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఔట్‌సోర్స్‌డ్ సర్వీసెస్ కార్పొరేషన్‌లో తమని భాగం చేసినట్లైతే ఇవన్నీ తమకు వస్తాయని వారు పేర్కొంటున్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మితో చర్చలకు తమ నేతలను ఆహ్వానించడంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న ఔట్‌సోర్సింగ్ మున్సిపల్ వర్కర్లు తాత్కాలికంగా సమ్మె విరమించారు. దాదాపు 55,400 మంది అక్రిడేటెడ్ సామాజిక ఆరోగ్య కార్యకర్తలు కూడా విధులకు దూరంగా వున్నారు. తమకు నెలకు రూ.26 వేలు కనీస వేతనంగా ఇవ్వాలని వారు పట్టుబడుతున్నారు. మున్సిపల్ పాఠశాలలను విద్యా శాఖ పర్యవేక్షణ కిందకు తీసుకువస్తూ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులపై మున్సిపల్ టీచర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ డిమాండ్లలో కొన్నింటిని అమలు చేయడానికి ప్రభుత్వం అంగీకరించడంతో సమగ్ర శిక్షా పథకానికి చెందిన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 22 రోజుల నుండి చేస్తున్న సమ్మెను ఇటీవలే విరమించారు. మధ్యాహ్న భోజన కార్మికులు, విద్యుత్ శాఖ ఉద్యోగులు, నిర్మాణ కార్మికులు, గ్రామ రెవిన్యూ అసిస్టెంట్లు, గ్రామీణాభివృద్ధి విభాగానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు వీరందరిదీ ఒకటే ఫిర్యాదు. ద్రవ్యోల్బణం నెలకొన్నప్పటికీ తమ ఆదాయాలు అస్సలు పెరగడం లేదని వాపోతున్నారు. 2019 ఎన్నికల సమయంలో పాదయాత్ర సందర్భంగా వేతనాలు పెంచుతానని, మరింత మెరుగైన పని పరిస్థితులు కల్పిస్తానని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆనాడు హామీ ఇచ్చారని, కానీ నేడు వాటన్నింటినీ గాలికి వదిలేశారని, మాట నిలబెట్టుకోలేదని వారు విమర్శిస్తున్నారు. తమ ఆందోళనలు, డిమాండ్ల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో ఆందోళన చేస్తున్న సంఘాలు తీవ్ర ఆగ్రహంతో వున్నాయి. సమ్మెల పట్ల ప్రభుత్వం తీసుకున్న కఠిన వైఖరితో సమస్య ఇంకా ముదిరిందని అత్యధికులు అభిప్రాయ పడుతున్నారు. వేతనాలు పెంచినట్లైతే వాటిని ప్రస్తుత బడ్జెట్లలోనే చెల్లించాల్సిన అవసరం వుంది. అందుకే పరిష్కారాలను కనుగొనడంలో జాప్యం జరుగుతోందనేది వాస్తవం. ఇదిలావుండగా, ఈ వైఫల్యాలన్నింటికీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకోవడానికి ఈ నిరసనలు, సమ్మెలు, ఆందోళనలన్నీ కూడా ప్రతిపక్షాలకు ఒక అవకాశాన్ని ఇచ్చాయి. తెలుగుదేశం–జనసేన కూటమి, బిజెపి, కాంగ్రెస్‌లు అన్నీ కూడా జగన్మోహన్ రెడ్డిపై దాడి చేస్తున్నాయి.

# దోమల నివారణకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 29:



గత నెల రోజులుగా నంద్యాల నగర ప్రజలపై దోమలు దండయాత్ర చేస్తున్నాయని దోమలను అరికట్టడంలో ప్రజా ప్రతినిధులు, మునిసిపాలిటీ అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ తెలిపారు.క శ్రీనివాస్ సెంటర్ లోని కార్యాలయంలో వారు మాట్లాడుతూ కుందునది,కేసి కెనాల్ లలో చెత్తాచెదారం పేరుకు పోయి మురికి నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు అక్కడ నివాసం చేస్తూ రాత్రి అయిందంటే నంద్యాల నగరం అంతా దోమల వ్యాపించి మనుషులను ఇంటి నుంచి బయటకు రానీయకుండా దాడి చేస్తున్నాయని వీటి వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వీటిని అరికట్టడంలో మున్సిపల్ అధికారులు,ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవరించడం పట్ల ప్రజారోగ్యం ఎలా కాపాడతారని వారు ప్రశ్నించారు.మున్సిపల్ అధికారులు వార్డులలో కాలువలను శుభ్రం చేయడంలో,అలాగే కాలువల లో బ్లీచింగ్ పౌడర్ కానీ,హై పో ద్రావణాన్ని పిచికారి చేయడంలో అలాగే రాత్రిపూట ఫాంగింగ్ చేయడంలో పూర్తిగా వైపల్యం చెందారని దీనివల్లనే దోమలు విపరీతంగా వ్యాపిస్తున్నాయని వారు తెలిపారు.నదులను శుభ్రం చేసి కాలువలో హై పో ద్రావణం పిచికారి,బ్లీచింగ్ చల్లడం, ఫాంగింగ్ చేయాలని వారు తెలిపారు. కాబ్బట్టీ మునిసిపాలిటీ అధికారుల నీర్లక్ష్యాని వీడి వెంటనే నగరంలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# అభివృద్ధి కోసం పదేళ్లపాటు కష్టపడ్డాం

### మహాలక్ష్మితో ఆటోడ్రైవర్లకు గోస

### ఎక్కడా 24 గంటల కరెంట్ రావడం లేదు

### చేవెళ్ల అసెంబ్లీ సమీక్షలో కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,జనవరి29

పదేండ్లు ఎంతో కమిట్‌మెంట్‌తో పనిచేశామని.. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సర్కారును నడిపించామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మూడోవంతు సీట్లను ఇచ్చి బలమైన ప్రతిపక్షంగా పనిచేయమని ప్రజలు బీఆర్‌ఎస్‌ను ఆదేశించా రని చెప్పారు. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మార్పు అనే పేరుతో అమాయకులైన యువతను కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. ఆరున్నర లక్షల మంది ఆటో డ్రైవర్లను సర్కారు గోసపెడుతు న్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ఎక్కడా 24 గంటల కరెంటు రావడం లేదని చెప్పారు. ల్గ÷తుబంధు అడిగితే చెప్పుతీసి కొడతామని అంటున్నారని విమర్శించారు. రైతుభరోసా ఇచ్చామంటూ అంతర్జాతీయ వేదికలపై అబద్ధం చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులను చెప్పుతో కొడతా మంటున్న కాంగ్రెస్‌ను ఓటుతో కొడదామన్నారు. అధికారంలో వచ్చిన వెంటనే రూ.2 లక్షల రుణం మాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని, ఇప్పటికీ అది అమలుకాలేదని చెప్పారు. రుణం తెచ్చుకున్న రైతులకు మొండి చేయి చూపించారని విమర్శించారు. డిసెంబర్ 9న రుణమాఫీ ్గ÷లుపై సంతకం చేస్తామని రేవంత్ చెప్పారని గుర్తుచేశారు. తాము ప్రభుత్వంలో ఉన్నామనే విషయాన్ని కాంగ్రెస్ మర్చిపోయినట్లుందని ఎద్దేవాచేశారు. కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం ఎప్పటి నుంచి ఇస్తారని ప్రశ్నించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ ప్రసంగం సామాన్య కాంగ్రెస్ కార్యకర్త ప్రసంగం కంటే హీనంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలిచ్చిందని, ఆ హామీలను అమలు చేయకుంటే బట్టలిప్పి నిలబెడతా మన్నారు. నోటికొచ్చిన హామీలిచ్చి ఇరుక్కుపోయారని విమర్శించారు. కాంగ్రెస్ ఐదేండ్లు అధికారం నిలుపుకుంటుందా.. లేదా వేచి చూద్దామన్నారు. పార్లమెంటు ఎన్నిల కోడ్ రాకముందే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బెదిరింపులకు బీఆర్‌ఎస్ కార్యకర్తలు భయపడొద్దని సూచించారు. ఎలాంటి కష్టం వచ్చినా తాము అండగా నిలబడతామని చెప్పారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ త్వరలో ప్రజల్లోకి వస్తారని చెప్పారు. దేశానికి, రాష్ట్రానికి బీజేపీ చేసిందేమీ లేదన్నారు. బీజేపీ వచ్చాకే మనం బొట్టు పెట్టుకోవడం నేర్చుకున్నాం అన్నట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఐటీఐఆర్‌పై బండి సంజయ్ ఒక్క మాట మాట్లాడలేదని, తెలంగాణ కోసం పార్లమెంటులో మాట్లాడేది బీఆర్‌ఎస్ నాయకులు మాత్రమేనని స్పష్టం చేశారు.

# ఎపిలో వేడెక్కుతోన్న రాజకీయం

## పరస్పర విమర్శలతో నేతల దాడులు - ముప్పేట దాడులతో పార్టీ నేతల సన్నద్ధం

అమరావతి,జనవరి29

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం అనేక సమస్యలు, సవాళ్ళను ఎదుర్కొంటోంది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు టిక్కెట్లు దొరకని నేతల నుండి పెరుగుతున్న అసమ్మతితో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సహా వివిధ వర్గాల వారి నుండి నిరసనలు, ఆందోళనలను ఎదుర్కొంటోంది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో, మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు గాను జగన్ పార్టీ 151 గెలుచుకుంది. రాష్ట్రంలోని 25 లోక్‌సభ స్థానాల్లోనూ 22 సీట్లను కైవసం చేసుకుంది. ఇటువంటి సవాళ్ళతో కూడిన సంక్లిష్ట సమయంలో, ఈసారి మొత్తంగా 175 అసెంబ్లీ స్థానాలను గెలుచుకునేలా పార్టీ కార్యకర్తల్లో స్ఫూర్తిని, ఉత్సాహాన్ని నింపేందుకు జగన్మోహన్ రెడ్డి 'వై నాట్ 175' అంటూ ఒక నినాదాన్ని తెర మీదకు తెస్తున్నారు. స్వంత పార్టీలోనూ, బయట పెరుగుతున్న అసమ్మతి ప్రభావం ఎన్నికల ఫలితాలపై ఎలా వుంటుందో అంచనా వేయడం అంత సులభం కాకపోవచ్చు కానీ అందుకుగల అవకాశాలను తోసిపుచ్చలేం.ఇక ఎన్నికల్లో గెలుపు కోసం అన్ని పార్టీలు రంగంలోకి దిగాయి. ఒకవైపు అధికార పార్టీ వైసీపీ, మరోవైపు ప్రధాన ప్రతిపక్షం టీడీపీ, ఇంకో వైపు.. కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలలు భారీ ఎత్తున సభలు నిర్వహిస్తూ రాజకీయ వేడి పుట్టిస్తున్నాయి. వైసీపీ అధినేత జగన్, అటు టీడీపీ అదినేత చంద్రబాబు కూడా.. పెద్ద ఎత్తున ఈ సభల్లో విమర్శలు.. ప్రతి విమర్శలు చేసుకున్నారు. షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు కూడా వేడిని అందుకున్నాయి. వచ్చే ఎన్నికలకు ఇది నాంది

అన్నట్టుగా మూడు పక్షాలు కూడా.. విమర్శలు సంధించుకున్నారు. విశాఖలో వైసీపీ అధినేత జగన్.. ఎన్నికల శంఖం పూరించారు. 'సిద్ధం' పేరుతో నిర్వహించిన సభలో ఎన్నికలకు తాము సిద్ధయ్యామని స్పష్టం చేశారు. ఇక, రా.. కదలిరా! సభలతో టీడీపీ అధినేత చంద్రబాబు పార్లమెంటు స్థాయి నియోజకవర్గాల్లో కొన్నాళ్లుగా సభలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కూడా వచ్చే ఎన్నికలకు రెడీ అయిపోయామని స్పష్టం చేస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీని పుంజుకునేలా చేసేందుకు వైఎస్ షర్మిల చేపట్టిన యాత్రలు కూడా జోరుగానే సాగుతున్నాయి. ఆయా సభలు, యాత్రల్లో ఒకరిపై ఒకరు విమర్శలతో రెచ్చిపోతున్నారు. ఒకరు రాష్ట్రానికి పట్టిన శని వదులుతుందని అంటే.. మరొకరు.. రాష్ట్రానికి ఉన్న శకుని వదిలిపోతాడని మాటల తూటాలు పేల్చుకున్నారు. అటు వైపు మాటల తూటాలు పేలితే.. ఇటు వైపు అంతకుమించిన బాంబులే పేలాయి. ఇలా.. ఇరు పక్షాల మధ్య పోటా పోటీ వ్యాఖ్యలు చోటు చేసుకున్నాయి. షర్మిల ఏకంగా.. అన్న సీఎం జగన్‌పైనా, అధికార పార్టీపైనా తీవ్ర విమర్శలు చేస్తున్నారు. మొత్తంగా ప్రచార హోరు హోరెత్తిపోతోంది. బిజెపి నుంచి ప్రచారంలోకి మోడీ, అమిత్ షాలు కూడా త్వరలోనే అడుగు పెట్టనున్నారు. అదేసమయంలో జనసేన అదినేత పవన్ కళ్యాణ్ కూడా జోరు పెంచుతున్నారు. టీడీపీ నుంచి నారా ప్యామిలీ, నారా లోకేష్, బ్రాహ్మణి, బాలయ్య.. వంటివారు దిగిపోనున్నారు. ఇక, కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా మరింత మంది ప్రచారం చేయనున్నారు. జై భారత్ నేషనల్ పార్టీ సహా కమ్యూనిస్టులు కూడా అరంగేట్రం చేయనున్నారు. మొత్తంగా ఎన్నికల వేడితో ఎపి రాజుకుంటోంది.

